Surya - Vishakhapatanam

సూర్య
విశాఖపట్నం
శుక్రవారం
10 మే 2019

అదృశ్యమైన పాప క్షేమం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సంగారెడ్డి ఆస్పత్రిలో అదృశ్యమైన శిశువు ఆచూకీ లభ్యం అయింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో చిన్నారిని పోలీసులు గుర్తించారు. పాపను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది రోజుల పాప క్షేమంగా ఉన్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. పాపను అప్పగిస్తే రూ.రెండు లక్షల నగదు పారితోషికం ఇస్తానంటూ గురువారం ఆసుపత్రిలో చిన్నారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరామర్శించి ప్రకటించారు. ఇద్దరు కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని, ప్రశ్నిస్తున్నారు. పాప క్షేమంగా ఉందన్న సమాచారం తెలియడంతో తల్లిదండ్రులు సంతోషంలో మునిగిపోయారు.

పోలీసుల కథనం ప్రకారం.. మాధవి, మల్లేష్ దంపతులు. ఏప్రిల్ 30 శుక్రవారం మాధవి డెలివరీ కోసం భర్త మల్లేష్ తో కలిసి సంగారెడ్డిలోని మాతా శిశు సంక్షేమ ఆస్పత్రికి వచ్చారు. అదే రోజునే మాధవి ప్రసవించింది. మే 6 సోమవారం ఉదయం ఆయా వచ్చి పాపకు పచ్చ కామెర్లు వచ్చాయని ట్రీట్‌మెంట్ కోసం శిశువును తీసుకెళ్లింది. అయితే పాపను అప్పగించే ముందు తల్లిదండ్రుల పేర్లు నిర్ధారణ చేసుకోకుండా మే 7 మంగళవారం వేరే వారికి పాపను అప్పగించారు. అయితే తల్లిదండ్రులు పాప గురించి ఆయాను అడగగా ఎప్పుడో అప్పగించామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.

దీంతో తల్లిదండ్రులు డీఎంహెచ్ వో దగ్గరకు వెళ్లగా అక్కడ కూడా నిర్లక్ష్యపు సమాధానం వచ్చింది. మీరు దగ్గరుండి చూసుకోవాలి అని తల్లిదండ్రులకు చెప్పారు. పాప తల్లిదండ్రులు, బంధువులు ఆస్పత్రి దగ్గర ఆందోళన చేపట్టారు. సంఘటనాస్థలికి డీఎస్ పీ చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, విచారణ చేపట్టారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో చిన్నారిని పోలీసులు గుర్తించారు. పాపను స్వాధీనం చేసుకున్నారు. పాప క్షేమంగా ఉన్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

నిఘా నీడలో స్ట్రాంగ్ రూములు

- స్ట్రాంగ్‌రూమ్‌లకు 800మందితో భద్రత
- మూడంచెల అమలు • అదనపు బలగాలతో పటిష్ట భద్రత • షిఫ్టు పద్ధతిలో పుట్ పెట్రోలింగ్

అయోమయంలో ఇంటర్ విద్యార్థులు

- 25 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
- ఇంకా వెలువడని రీకౌంటింగ్, వెరిఫికేషన్ ఫలితాలు

ఇదే అసలు కడుపుమంట

చంద్రబాబుపై విజయసాయి రెడ్డి ధ్వజం

...ఆమోదించకుండా కొత్త ప్రభుత్వానికి అవకాశమివ్వాలని గవర్నర్‌ను కోరారు. నక్క జిత్తుల రాజకీయాలకు మరో పందేళ్ల పేటెంటు పీడే చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మరణిస్తే, కొడుకు శ్రావణ్‌ను మంత్రిని చేశారని, 6 నెలల గడువు ముగిసిందని గుర్తు చేశారు. తండ్రిలా ఆ కుటుంబాన్ని ఆదుకుంటా అన్నావని లోకేష్ ఎమ్మెల్సీ సీటును శ్రావణ్‌కు ఎందుకివ్వలేక పోయావ్" అని నిలదీశారు. సొంత జిల్లా రైతులను...

టీవీ9 సీఈవో రవి ప్రకాశ్‌పై కేసు నమోదు

- సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు • సీఈవో పదవి నుంచి రవి ప్రకాశ్‌ను తొలగించిన టీవీ9 • రవి ప్రకాశ్ కోసం తెలంగాణ పోలీసుల వేట • టీవీ9 కార్యాలయంలో పోలీసుల సోదాలు
- రవి ప్రకాశ్ భార్యకు నోటీసులు అందజేసిన పోలీసులు
- సినీనటుడు శివాజీ ఇంట్లో సోదాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఫోర్జరీతోపాటు యాజమాన్యానికి తెలియకుండా నిధులు మళ్లించారంటూ ఆరోపణలతో టీవీ9 సీఈవో రవిప్రకాశ్‌పై సైబర్ క్రైమ్‌లో ఐపీసీ 406, 420, 467, 469, 471, 120, 90, 160, ఐటీ యాక్ట్ 66, 72 సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో ఆయన కోసం రెండు రోజుల నుంచి తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. నిధుల మళ్లింపు...

'23న మోడీ సర్కార్‌కు చరమగీతం పాడనున్నారు'

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇంటర్ ఫలితాల్లో అవకతవకలు ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని కాంగ్రెస్ మహిళా నేత రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం ఎంపీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ప్రజాస్వామ్యానికి అర్థంపట్టేలా ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధిక స్థానాలు గెలుస్తుందని వెల్లడించారు. ఈనెల 23న మోడీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడనున్నారని వ్యాఖ్యానించారు.

'ఓటమి భయంతోనే రాజీవ్‌పై మోడీ ఆరోపణలు'

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీపై ప్రధాని మోడీ వ్యాఖ్యలు అవాస్తవమని కాంగ్రెస్ నేత మల్లు రవి కొట్టిపారేశారు. ప్రధాని మోడీ దిగజారి మాట్లాడుతున్నారని తెలిపారు. ఓటమి భయంతోనే రాజీవ్‌గాంధీపై మోడీ ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయ లబ్ధికోసమే ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నోట్ల రద్దు వల్ల రైతులకు, ప్రజలకు ఒరిగిందేమీలేదని స్పష్టంచేశారు.

రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన కుటుంబం సెలవుల్లో విహారానికి వెళ్లడానికి ఐఎన్ఎస్ విరాట్‌ను సొంత ట్యాక్సీలా ఉపయోగించుకున్నారని ప్రధాని మోడీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

మూడు రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

అమరావతి, సూర్యబ్యూరో: భానుడి భగభగ లు మరో మూడు రోజులు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. 9,10,11 ఉష్ణోగ్రత 43 డిగ్రీలు దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత క్రమంగా తగ్గి 40 డిగ్రీలకు చేరుకుంటుందని తెలిపింది. కాగా, బుధవారం గరిష్ఠంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, అత్యల్పంగా 30 డిగ్రీలు నమోదైంది. 12, 13, 14 తేదీల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా బయటకు వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీటిని అధికంగా తీసుకోవాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే నీరు అధిక మోతాదులో తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే నిమ్మరసం, చెరుకు రసం, మజ్జిగ తాగడం వల్ల ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.

విశాఖలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

విశాఖపట్నం, సూర్యబ్యూరో: విశాఖ కేంద్రంగా నడుస్తున్న కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. కిడ్నీ రాకెట్‌లో పలువురు దళారీలు, పలు ప్రైవేటు ఆస్పత్రులు, డబ్బులు ఆశ చూపి పేదల కిడ్నీలను దోచేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశాఖలో కిడ్నీ రాకెట్ ఆగడాలు మితిమీరి పోయాయి. కిడ్నీ ఇస్తే రూ.12 లక్షలు ఇస్తామంటూ కూకట్‌పల్లికి చెందిన సెక్యూరిటీ గార్డు పార్థసారథికి దళారి ఆశ చూపించాడు. కిడ్నీ తీసుకున్న తర్వాత రూ. ఐదు లక్షలు ఇచ్చి దళారి చేతులు దులుపుకున్నాడు. దళారిని బెంగళూరుకు చెందిన మంజునాథ్‌గా గుర్తించారు. కిడ్నీ తీసుకుని మోసగించారని బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసులో నిందితుడు మంజునాథ్ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

నంద్యాలకు రేపు పవన్ కల్యాణ్ రాక

అమరావతి, సూర్యబ్యూరో: జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈనెల 11వతేదీన కర్నూలు జిల్లా నంద్యాల వెళ్లనున్నారు. ఎస్పీ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల లోక సభ స్థానం నుంచి ఎస్పీ వై రెడ్డి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన అనారోగ్యంతో కొద్ది రోజుల కిందట తుది శ్వాస విడిచారు. పవన్ శనివారం నంద్యాల వెళ్తారు. ఆరోజు రెడ్డికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

పరిషత్ పీఠాలన్నీ టీఆర్ఎస్‌కే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ మెజారిటీ జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు గెలుచుకోవడంతోపాటు, అన్ని జిల్లాపరిషత్ చైర్మన్ పదవులను దక్కించుకుంటుందని ఆ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో 16 ఎంపీ స్థానాల్లో ప్రజలు టీఆర్ఎస్‌కు మద్దతు పలికారని, పరిషత్ ఎన్నికల్లోనూ తమపార్టీ పక్షానే నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో కేసీఆర్ ఫ్రంట్ వైపే ప్రాంతీయ పార్టీలు వచ్చే అవకాశం ఉందని నామ అన్నారు. దేశంలో నదుల అనుసంధానం, తాగు, సాగునీటి సమస్య కేసీఆర్‌తోనే పరిష్కారమవుతుందని, ఈ సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

NOTICE FOR GOING CONCERN SALE (GCS) UNDER INSOLVENCY AND BANKRUPTCY CODE, 2016
E-AUCTION SALE NOTICE

IMPEX METAL & FERRO ALLOYS LIMITED (in Liquidation)
(CIN: U27101WB1991PLC051901)
Regd. Office – 35, C. R. Avenue, Kolkata –700 012
Corporate Office – SKP House, 132A, S. P. Mukherjee Road, Kolkata – 700 026
Sale of Corporate Debtor as a going concern "AS IS WHERE IS WHATEVER THERE IS AND WITHOUT RECOURSE BASIS"

Details of the Property	Reserve Price for the Property	EMD (10% of reserve price)
Going Concern Sale (GCS)	80.00 Crores	8.00 Crores

Last date of submission of EMD and Bid: 20.05.2019 on or before 05:00pm Bid increment value: Rs. 25,00,000/-
Date and Time of the Auction:
22.05.2019 and time between 11:00 am to 01:00 pm
For details of the property, download the Process Memorandumand Terms and Conditions of the auction please Visit website: *https://ncltauction.auctiontiger.net*
For E-Auction support, please contact
Mr. Bharathy Raju, Mobile: +91-8939000594

Sd/-
Samir Kumar Bhattacharyya
Liquidator of Impex Metal & Ferro Alloys Limited
IBBI Regn. No. IBBI/IPA-002/IP-N00273/2017-2018/10831
Address: Sagar Trade Cube, 104, S. P. Mukherjee Road, Kolkata - 700 026
Mobile: +91-8584947677
E-mail ID: skb.resolution@gmail.com